మన బలగం
సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
17-12-2024 మంగళవారం పేజీలు 4 www.manabalagam.com

## మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు



హైదరాబాద్, డిసెంబర్ 16 : తెలంగాణ ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. వచ్చే మార్చి 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు బోర్డు ప్రకటించింది. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. జనవరి 29న ఇంటర్ ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష, 30న పర్యావరణ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది.



## మేడారం ఆలయాలకు మహర్దశ

- అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయింపు
- నిర్మాణానికి ప్రభుత్వం రూ.1.92 కోట్లు మంజూరు
- పునర్నిర్మాణానికి టెండరు ప్రక్రియ పూర్తి
- 2026లో జరిగే మహాజాతర నాటికి పనులు పూర్తి

హైదరాబాద్, డిసెంబర్ 16: మేడారం సమ్మక్క, సారలమ్మ ఆలయాల పునర్నిర్మాణానికి టెండరు ప్రక్రియ పూర్తయ్యింది. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. 2026లో జరిగే మహాజాతర నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులు పట్టుదలగా ఉన్నారు. ఈ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.1.92 కోట్లు మంజూరు చేసింది. దీంతో పనులు వేగంగా జరుగుతాయని అధికారులు చెబుతున్నారు. 1971లో దేవాదాయశాఖ వనదేవతలిద్దరికీ ఆలయాలు నిర్మించింది. అవి చిన్నగా ఉండటం, ప్రస్తుతం భక్తుల రాక పెరగడంతో పూజా కార్యక్రమాలకు ఇబ్బందిగా మారింది. దీంతో నూతన నిర్మాణాలు చేపట్టాలని పూజారులు ప్రభుత్వాన్ని కోరుతూ వస్తున్నారు. దీనిపై దృష్టిసారించిన దేవాదాయశాఖ.. ఈ ఏడాది మహాజాతర ముగిసిన తర్వాత మిగతా 2 లో



# కొత్తగా 10 లక్షల రేషన్ కార్డులు

**• 31 లక్షల మందికి ప్రయోజనం • శాసనమండలిలో మంత్రి ఉత్తమ్ ప్రకటన**

హైదరాబాద్, డిసెంబర్ 16 : ప్రభుత్వ అంచనా ప్రకారం కొత్తగా పది లక్షల కొత్త రేషన్ కార్డుల మంజూరు ఉండవచ్చని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. తద్వారా 31 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. కొత్త రేషన్ కార్డుల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేను ఆధారం చేసుకుంటామన్నారు. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరుతో ప్రభుత్వంపై అదనంగా రూ.956 కోట్ల భారం పడుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులను జారీ చెయ్యబోతున్నట్లు ఉత్తమ్ వెల్లడిరచారు ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో అదనపు పేర్ల నమోదుకు మీ సేవ కేంద్రం ద్వారా గడిచిన పదేళ్లుగా వచ్చిన 18 లక్షల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ ఉపసంఘం నియమించారని చెప్పారు. తనను చైర్మన్ గా, సహచర మంత్రులు దామోదరం రాజనరసింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు సభ్యులుగా ఉన్నారని వెల్లడించారు. ఈ ఉప సంఘం పలుమార్లు సమావేశమై సిఫారసులను కేబినెట్ ఆమోదం కోసం పంపించినట్లు తెలిపారు. తెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియలో సుప్రీంకోర్టుకు సక్సేనా కమిటీ మిగతా 2 లో

## నెహ్రూ యువ కేంద్రం బ్లాక్ లెవల్ స్పోర్ట్స్



..2 లో



..3 లో

## సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలు షురూ

- క్రీడలు విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని వెలికితీస్తాయి
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

## ముఖద్వారం నిర్మాణానికి భూమి పూజ



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16 (మన బలగం): జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయ ముఖద్వార నిర్మాణానికి సోమవారం భూమిపూజ చేశారు. స్వాగతసుమాంజలులను తెలిపే విధంగా నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో హరిజన సంఘ అధ్యక్షులు నీరటి రత్నం, బట్టు రవి, భీమ రవి, బట్ట జక్కరయ్య, బట్టు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాల్లో ప్రత్యేక పూజలు



ఇ బ్రహీంప ట ్నం, డిసెంబర్ 16 (మన బలగం): జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, యమాపూర్, పక్కిర్ కొండాపూర్, వేములకుర్తి, బర్తిపూర్, ములరాంపూర్, ఎర్దండి, కోమటి కొండాపూర్, వర్షకొండ, కోజకొత్తూరు, కేశపూర్, డబ్బా, అమ్మక్కపేట్, ఇబ్రహీంపట్నం, ఎర్రాపూర్ గ్రామాల్లోని శివాలయాల్లో సోమవారాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృత అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ చేసారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేసారు.

## గురుబ్రహ్మ అవార్డుకు అంబటి ఎంపిక



నిర్మల్, డిసెంబర్ 16 (మన బలగం): మదర్ థెరిసా సోషల్ వెల్ఫేర్ సంస్థ విశాఖ వారు నిర్మల్‌కు చెందిన అంబటి నారాయణకు గురుబ్రహ్మ 2024 రాష్ట్ర అవార్డును ప్రకటించారు. ఉత్తమ బోధన, సామాజిక సేవ, కవిగా సేవలందిస్తున్నందుకు సంస్థ అధ్యక్షులు కృష్ణ మూర్తి ఈ అవార్డును ప్రకటించారు.

## రుణమాఫీ చేయించాలని కలెక్టర్ కు వినతి

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16 (మన బలగం): జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్శకొండ గ్రామానికి చెందిన రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. క్రాప్‌లోన్ రెండు లక్షల రూపాయలపై చిలుకు ఉన్నందున మాఫీ కాలేదని, ఒకే ఇంట్లో భార్యకు 90 వేలు భర్తకు 1.30 వేలు ఉన్నా రుణం మాఫీ కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మా రుణమాఫీ అయ్యేలా చూడాలని ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## నెహ్రూ యువ కేంద్రం బ్లాక్ లెవల్ స్పోర్ట్స్

బుగ్గారం, డిసెంబర్16 (మన బలగం): జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ మైదానంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి భూమయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర్ రెడ్డి, చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ డిస్టిక్ కోఆర్డినేటర్ భూమేష్, యువజన నాయకులు సుంకం ప్రశాంత్ చీఫ్ గెస్ట్ గా ఎస్ వెంకటేశ్వర్లు ఎంఈఓ విచ్చేసి క్రీడలను ప్రారంభించారు. క్రీడా పోటీల్లో అనంతరము ముఖ్య అతిథులు విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు, పోటీల్లో వాలీబాల్ ప్రథమ బహుమతి బుగ్గారం, ద్వితీయ బహుమతి చిల్వకోడూర్ గెలుచుకుంది, కబడ్డీ ప్రథమ బహుమతి గుంజపడుగు, ద్వితీయ బహుమతి, లోత్తునూర్ గెలుచుకుంది, పరుగు పందెం లో వినయ్, అభినయ్,సాయి వర్ధన్, విజేతలుగా నిలిచారు,గెలుపొందిన బుగ్గరం మరియు గుంజడుగు జట్టుల కు స్పోర్ట్స్ కిట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో వాలంటరీ మారం గణేష్, పిఈటి రవితేజ, హరీష్ తో పాటు ఇతరులు పాల్గొన్నారు.

# కొత్తగా 10 లక్షల రేషన్ కార్డులు

మొదటి పేజీ తరువాయి

సమర్పించిన సిఫారసులను పరిగణనలోకి తీసుకున్నట్లు ఉత్తమ్ చెప్పారు. అంతే గాకుండా రాష్ట్రంలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లోక్ సభ, రాజ్యసభ సభ్యుల నుంచి సేకరించిన సూచనలను మంత్రివర్గ ఉప సంఘం పరిగణనలోకి తీసుకున్నట్లు ఆయన చెప్పారు. వీటన్నింటినీ అధ్యయనం చేసిన ఉపసంఘం.. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరుకు అర్హతా ప్రమాణాలు నిర్ణయిస్తూ చేసిన సిఫారసులు.. కేబినెట్ ముందుంచినట్లు ఆయన వివరించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న చౌక ధరల దుకాణాల డీలర్ల భర్తీ ప్రక్రియను చేబడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. కొత్తగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీలతో పాటు తాండాలలో చౌక ధరల దుకాణాల ఏర్పాటు చేస్తామన్నారు. చౌక ధరల దుకాణాల ద్వారా ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని ప్రజలెవ్వరు వినియోగించక పోవడంతో.. దారి మళ్లుతున్న వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించిందన్నారు. అందుకే తెల్ల రేషన్ కార్డు దారులందరికీ ఇకపై సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో తెలంగాణ ప్రాంతంలో 91 లక్షల 68 వేల 231 రేషన్ కార్డులు ఉండేవన్నారు. మొత్తం లబ్ధిదారుల సంఖ్య 3.38 కోట్లని ఆయన సభకు వివరించారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఇక్కడి నుంచి ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారు తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్లారని, 2 లక్షల 46 వేల 324 రేషన్ కార్డులు రద్దు అయినట్లు ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణ ఏర్పడ్డాక 2.7 కోట్ల లబ్ధిదారులకు గాను మొత్తం 89 లక్షల 21 వేల 907 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు.



# మేడారం ఆలయాలకు మహర్దశ

మొదటి పేజీ తరువాయి

మార్చిలో ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఈ నేపథ్యంలో.. నవంబరులో రూ.1.92 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నెల 12న టెండరు ప్రక్రియ ముగిసింది. త్వరలోనే పనులు ప్రారంభించి మహాజాతర కంటే ముందే నిర్మాణం పూర్తి చేస్తామని.. మేడారం ఆలయ కార్యనిర్వహణాధికారి స్పష్టం చేశారు. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర.. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర. రెండేళ్లకోసారి జరిగే ఈ వనదేవతల జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. గతంలో కేవలం జాతర సమయంలోనే భక్తులు వచ్చేవారు. కానీ ఇప్పుడు నిత్యం వేల మంది అమ్మవార్ల దర్శనం కోసం వస్తున్నారు. మేడారంలోని దేవతల గద్దెల ప్రాంగణం విస్తరణకు మాస్టర్ ప్లాన్ రూపొందనుంది. నాలుగు దశాబ్దాల కిందట దాతలు నిర్మించిన గద్దెల ప్రాంగణమే ఇప్పటికీ అందుబాటులో ఉంది. జాతరకు ముందు అప్పుడప్పుడు మార్పులు, చేర్పులు చేస్తున్నారు. కానీ శాశ్వతంగా అభివృద్ధి చేయడం లేదు. గద్దెల ప్రాంగణం వద్ద ఎలాంటి మార్పులు చేయకపోవడంతో.. జాతర సమయంలో భక్తుల నియంత్రణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్పటికే మేడారం వెళ్లే రహదారుల అభివృద్ధికి రూ.17.50 కోట్లు, గెస్ట్ హౌస్ ల నిర్మాణాలకు రూ.3.50 కోట్లు మంజూరు చేసి.. పనులు చేపట్టారు. తాజాగా.. వనదేవతల గద్దెల ప్రాంగణంలో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందినట్లు అధికారులు చెబుతున్నారు. సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొనేందుకు పస్రా, చింతల్ , కొండాయి, తాడ్వాయి మీదుగా మేడారంలో ప్రవేశించి.. గద్దెల ప్రాంగణానికి చేరుకొనేందుకు వీలుగా రోడ్ల నిర్మాణానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు.

# నేడు లోక్‌సభ ముందుకు జమిలి బిల్లు

- **సభలో ప్రవేశ పెట్టనున్న న్యాయశాఖ మంత్రి**
- **అనంతరం జేపీసీకి పంపేందుకు సిద్ధం**

న్యూఢిల్లీ, డిసెంబర్ 16: దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపొందించిన రెండు కీలక బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఒకే దేశం–ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించే జమిలి ఎన్నికలపై లోక్‌సభలో బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలిసింది. మంగళవారం లోక్‌సభలో ఈ బిల్లులను ప్రవేశ పెట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తాజాగా వెల్లడిరచాయి. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలిపాయి. ఆ తర్వాత దీనిని చర్చ కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు. వాస్తవానికి రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంత చట్టాల సవరణ బిల్లును సోమవారం సభలో ప్రవేశ పెట్టనున్నట్లు ముందుగా వార్తలు వచ్చాయి. అయితే తాజాగా రివైజ్ చేసిన లోక్‌సభ బిజినెస్ జాబితాలో వీటిని తొలగించారు. లోక్‌సభ కార్యదర్శి విడుదల చేసిన రివైజ్డ్ జాబితాలో సోమవారం ఈ రెండు బిల్లులకు సంబంధించిన అజెండాను పెట్టలేదు. దీంతో ఈ బిల్లులు నేడు సభ ముందుకు రాలేదు. మంగళవారం



ఈ బిల్లులు లోక్‌షభ ముందుకు రానున్నట్లు ప్రభుత్వ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసన సభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. ఈ క్రమంలో మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు ఉద్దేశించిన 'ఒకే దేశం–ఒకే ఎన్నిక' ప్రణాళికకు శ్రీకారం చుట్టారు. ఎట్టకేలకు పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం లోక్‌సభ లో ప్రవేశపెట్టనుంది. జమిలి ఎన్నికల నిర్వహణపై అనేక అనుమానాలు నెలకొన్నవేళ దీనిపై విస్తృత సంప్రదింపుల కోసం బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీ (ఏఖఅ)కి పంపించాలని స్పీకర్ ఓం బిర్లాను కేంద్రమంత్రి అభ్యర్థించనున్నారు. అనంతరం ప్యానెల్ కమిటీ ఏర్పాటుకు సభ్యులను ప్రతిపాదించాలని సభాపతి పార్టీలను కోరనున్నారు. సాయంత్రానికి కమిటీ సభ్యులను ప్రకటించే అవకాశం ఉంది. పార్లమెంట్‌లో పార్టీల సంఖ్యాబలం ఆధారంగా కమిటీలో వారికి చోటు దక్కుతుంది. అంటే అతిపెద్ద పార్టీ అయిన భాజపా నుంచి ఒక ఎంపీ కమిటీ ఛైర్మన్‌గా ఉంటారు. తొలుత ఈ ప్రతిపాదిత కమిటీకి 90 రోజుల సమయం కేటాయిస్తారు. అవసరాన్ని బట్టి ఆ తర్వాత దాన్ని పొడిగిస్తారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటే స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలోని కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో జమిలి ప్రణాళికకు ఇటీవల కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి పక్కనబెట్టి.. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోసం రూపొందించిన రెండు బిల్లులను కేంద్ర కేబినెట్ ఈనెల 12న ఆమోదించింది. వీటిని ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే లోక్‌సభ ముందుకు తీసుకురావాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉంది. ప్రస్తుత సమావేశాలు 20తో ముగియనున్నాయి.

MANA BALAGAM
మన బలగం
సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక

## ఉచిత కంటి వైద్య శిబిరం

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16 (మన బలగం): జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇబ్రహీంపట్నం ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఇబ్రహీం పట్నం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుడ ఎలిసె శాంతభూషణ్ సోమవారం తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు క్యాంపు ఏర్పాటు జరుగుతున్నదని, గ్రామస్తులు, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యాంపు అనంతరం కరీంనగర్‌లోని రెకుర్తిలో ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించుకునే వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు వెంట తెచ్చుకోవాలని లయన్స్ క్లబ్ చైర్మన్ భూషణ్ కోరారు. లయన్స్ క్లబ్ సభ్యులు శిబిరంలో పాల్గొని విజయవతం చేయాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ బోనగిరి భూమేశ్, ట్రెజరరి మార బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16 (మన బలగం): సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం తహసిల్దార్ ప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్ కార్యాలయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి పలు శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు తమ సమస్యలు ఉంటే నేరుగా ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి సంబంధిత శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పిస్తే పరిష్కారానికి సులభతరం అవుతుందని తహసిల్దార్ సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాంబరి చంద్రశేఖర్, ఏవో అకు రాజ్ కుమార్, ఎంఈవో బందరి మధు, ఏపీఎం శంకర్, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వేములకుర్తిలో అయ్యప్ప స్వామి పడిపూజ



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16 (మన బలగం): జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో సోమవారం ఉదయం అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం ఆడంబరంగా జరిగింది. గ్రామానికి చెందిన ద్యావరశెట్టి శివానందం –భవనీ, ద్యావరశెట్టి మణిదీప్ – అఖిల ఇంట్లో అయ్యప్ప స్వామి ఆలయ అర్చకులు నిటురి అశోక్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. గణపతి, సుబ్రహ్మణ్యం కలిశ, గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు, అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ, అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అయ్యప్ప స్వామి దీక్షాపరులు భజన సంకీర్తనలు అలరించాయి. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు. పూజా కార్యక్రమం అనతరం గురు సన్మానం జరిగింది. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కున గోవర్ధన్, గురుస్వాములు మంత్రి అంజయ్య, దోమ్మటీ ప్రవీణ్, ఏలిగేటి రమేష్, బండారి మారుతి, అంకతి భరత్ కుమార్, బసెట్టీ హరిష్, చింత లవకుమార్, కట్కం శ్రీనివాస్, కోత్త శ్రీకాంత్, చకినం ప్రశాంత్, ద్వావరశెట్టి విశ్వనాథం, కట్కం మణి చరణ్, బసెట్టీ నరేష్, బసెట్టి హన్మల్లు, బుసం సుధకర్, ద్యావరశెట్టి అరుణ్ కుమార్, సౌడల సంజివ్, నాంపల్లి వెంకటాద్రి, ఎడిపెల్ళి మురళి, దేశేట్టి రాజరెడ్డి, గుమ్మల నరేష్, పెంట లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్ గోవర్ధన్ కు సన్మానం

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16 (మన బలగం): జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో సోమవారం మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్‌ను మొదటిసారిగా వేములకుర్తి గ్రామానికి విచ్చేయగా శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో మంత్రి అంజయ్య, అంకతి భరత్ కుమార్, ద్యావరశెట్టి శివానందం, చౌడాల సంజీవ్, ఆరే రమేశ్, రెడ్డవైన అజయ్ కుమార్, సంఘ తిరుపతి, బాసెట్టి హరీష్, చేపూరి రాము తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలు షురూ

- క్రీడలు విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని వెలికితీస్తాయి
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్, డిసెంబర్ 16 (మన బలగం): క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు ప్రతిభను మెరుగుపరుచుకోవడానికి ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం సీఎం కప్ –2024 జిల్లా స్థాయి క్రీడా పోటీల ప్రారంభం సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సీఎం కప్ క్రీడలు యువతకు క్రీడా ప్రాముఖ్యతను చాటి చెప్పే గొప్ప వేదిక అన్నారు. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు వారి ప్రతిభను మెరుగుపరచడానికి ఒక అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తాయన్నారు. సీఎం కప్ క్రీడా పోటీలలో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో పాల్గొనేలా యువతను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో విజయవంతంగా పోటీలను నిర్వహించామని, మంగళవారం నుంచి 4 రోజులపాటు జిల్లా స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడలలో పాల్గొంటారని చెప్పారు. క్రీడా పోటీల్లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. గెలుపోటములు సహజమని, కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసమే నిజమైన విజేతలుగా నిలబెడతాయి అన్నారు. యువత చదువుతోపాటు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా పథకాలు సాధించాలని అన్నారు. క్రీడా నైపుణ్యాన్ని పిల్లల్లో అభివృద్ధి చేయడానికి, నైపుణ్యం కలిగిన కోచ్‌లను నియమించడానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతానని తెలిపారు.

మున్సిపల్ చైర్మన్ గంధ్రత్ ఈశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల కోసం నిర్మల్ జిల్లాలో స్పోర్ట్స్ పాఠశాల నిర్మించే విధంగా తమవంతు ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వం విద్యా, ఉద్యోగాలలో రెండు శాతం రిజర్వేషన్ కల్ప్‌స్తారని, క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించాలని కోరారు. అనంతరం కలెక్టర్ క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు.

జిల్లా స్థాయిలో జరిగే క్రీడా పోటీలలో ఈ రోజు కబడ్డీ, ఖోఖో, బేస్ బాల్, సాఫ్ట్ బాల్, ఆర్చరీ, జూడో పోటీలు నిర్వహించనున్నారు. ఇందులో జిల్లా వ్యాప్తంగా 18 మండలాల నుంచి సుమారు 1700 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఖమర్ అహ్మద్, ఎఫ్ఎసీఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ రవీందర్ గౌడ్, పేటా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూక్య రమేశ్, భోజన్న, కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి సునీల్, వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లాలోని న్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

నిర్మల్, డిసెంబర్ 16 (మన బలగం): ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ప్రజావాణిలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆమె అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌తో కలిసి అర్జీలను స్వీకరించారు. విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, రెవెన్యూ, భూ సంబంధిత తదితర సమస్యలపై ప్రజలు అర్జీలను సమర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న అర్జీలను వారంలోగా పరిష్కరించాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే సంక్షేమ వసతి గృహాలను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ మెరుగైన విద్య, భోజన వసతులు కల్పించాలని, గ్రామాలలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిధులిచ్చి నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేయండి

### ఎంపీ అర్వింద్ ను కోరిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల, డిసెంబర్ 16 (మన బలగం): జగిత్యాలకు నవోదయ పాఠశాలను తెచ్చి ఎనిమిదేండ్ల ఈ ప్రాంత ప్రజల కల నెరవేర్చారని, అలాగే మరిన్ని నిధులిచ్చి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఎంపీ అర్వింద్‌ను కోరారు. వివిధ పనులకు రాజస్థాన్, ఢిల్లీ వెళ్లిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పలువురు కేంద్ర మంత్రులతోపాటు నిజామాబాద్ ఎంపీ అర్వింద్‌ను కలిసి పుష్ప గుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. జగిత్యాల ప్రాంత ప్రజల 8 ఏండ్ల ఆకాంక్ష మీ కృషితో నెరవేరిందని ఎంపీ అర్వింద్‌ను సంజయ్ కొనియాడారు. అలాగే

జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం నుంచి నేషనల్ హైవే విస్తరణలో భాగంగా అంతర్గాం వద్ద బ్రిడ్జి, అండర్ పాస్ వే లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. రాయికల్ మండలం బోర్నపల్లి జగన్నాథ్‌పూర్ గ్రామాల మధ్యల బ్రిడ్జి నిర్మాణ అవసరం ఉందని, నిధులు కేటాయించాలని కోరారు. జగిత్యాల నుంచి చలిగల్, సింగరావుపేట్ ఇటిక్యాల వెళ్లే జాతీయ రహదారిలో లో లెవెల్ వంతెనలు ఉండడం వల్ల వర్షాలు కురిసిన సందర్భంలో ప్రజల రాకపోకలకు, రవాణాకు ఇబ్బందిగా మారిందని, ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. నిజామాబాద్– జగదల్పూర్ జాతీయ రహదారి నేషనల్ హైవే అనంతారం గ్రామం వద్ద నూతన బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. జగిత్యాల నుంచి పోలాస రహదారిలో తిప్పన్నపేట పోలాస గ్రామాల మధ్యలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని దానిని బ్లాక్ స్పాట్ రోడ్డుగా గుర్తించి నిధులు మంజూరు చేసి డివైడర్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. జగిత్యాల నియోజకవర్గ బీర్పూర్ మండలంలో గిరిజన ఆదివాసి బంజారాల చాలా కుటుంబాలు వున్నాయని కోమన్ పల్లిలో ఏకలవ్య పాఠశాల ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే వినతి పత్రాన్ని ఇచ్చారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వినతులపై సానుకూలంగా స్పందించిన ఎంపీ అర్వింద్ నిధుల మంజూరుకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

# ఇటు డెలివరీ టైం.. అటు గ్రూప్-2 పరీక్ష

- ప్రసూతి దినం రోజు ఆసక్తికర ఘటన
- పరీక్ష కేంద్రం వద్దనే 108 వాహనం



నేడే ప్రసూతి దినం.. అయినా తగ్గేది లేదు.. పరీక్ష రాయడమే లక్ష్యం.. ఉద్యోగమే నా ఊపిరి.. అంటూ నిండు చూలాలు సోమవారం గ్రూప్–2 పరీక్షలు రాసింది. అధికారులు ఆసుపత్రికి వెళ్లాలని సూచించినప్పటికీ తన లక్ష్యం పరీక్ష రాయడం, ఉద్యోగం సాధించడం అంటూ మొండికేసిన రేవతి చిట్టచివరికి పరీక్ష రాసి తన పంతం నెగ్గించుకుంది. నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూరు మండలం బాణాల గ్రామంలో ఈ ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. రేవతి అనే నిండు గర్భిణి. సోమవారం రెండో రోజు గ్రూప్–2 పరీక్షలు రాసింది. ఆస్పత్రిలో వైద్యులు సోమవారం ప్రసూతి తేదీని ఇచ్చినప్పటికీ పరీక్ష రాయాలని పట్టుదలతో అనుకున్నది సాధించింది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా పరీక్ష రాయాలని రేవతి మొండికేయడంతో పరీక్షా కేంద్రం వద్ద 108 వాహనాన్ని, ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు. రేవతి పరీక్ష సమయం పూర్తయ్యే వరకు అధికారులు ఉత్కంఠతో ఉన్నారు. ప్రశాంతంగా రేవతి పరీక్ష పూర్తి కావడంతో ఊపిరి పించుకున్నారు.